క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



దామరగిద్ద: మండలంలోని నర్సాపూర్‌లో ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన రూ.5లక్షలతో మంజూరు చేసిన సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దాసరి రాములు, నర్సింహులు, మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. రోడ్డు నిర్మాణంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేవేందర్, అజయ్, గోపాల్ పాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని దాసర్‌దొడ్డిలో శుక్రవారం సీసీరోడ్డు నిర్మాణపనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్‌కుమార్ ప్రారంభించారు. గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉండటంతో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా నిధులు మంజురు చేశారు. కాలనీలో సీసీరోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



మరికల్: మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణంతోపాటు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి నాలుగుఏళ్లు పూర్తిచేసుకోవడంతో అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరణచేసి పూజలు చేశారు. అనంతరం ఆలయంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సవరమ్మ దేవతకు పూజలు



కృష్ణా: మండలంలోని కున్సిలో శుక్రవారం సవరమ్మ దేవత ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌చారి ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమ అర్చన, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రెండు ట్రాక్టర్ల ఇసుక డంపు సీజ్

మాగనూర్: మండల పరిధిలోని పర్మన్‌దొడ్డి సమీపంలో నిల్వ ఉంచిన రెండు ట్రాక్టర్ల ఇసుక డంపును గుర్తించి సీజ్ చేసినట్లు ఆర్ఐ శ్రీశైలం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. అడవిసత్యరం గ్రామపెద్ద వాగు నుంచి ఉదయం సమయంలో ఇసుక తరలించినట్లు కొందరు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామంలోని ఇసుక డంపును పరిశీలించగా అక్కడ అనుమతులు లేని ఇసుక డంప్‌ను గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని, ఇంటి నిర్మాణానికి ఇసుక ప్రభుత్వ అనుమతి ద్వారా మాత్రమే తరలించుకోవాలని సూచించారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



కృష్ణా: మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్ యూటీఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తుందని నూతన అధ్యక్షుడు శివరాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండల టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా శివరాజ్, ప్రధాన కార్యదర్శిగా అనిల్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా వినోద్, జ్యోతి, కోశాధికారిగా శంకర్, కార్యదర్శులుగా నాగరాజు, నాగభూషణం, సోమనాథ్, సభ్యులుగా అర్చన, అర్జున్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వేణుగోపాల్, వెంకట్‌స్వామి, గంగాధర్ పాల్గొన్నారు.

25న ఉచిత వైద్యశిబిరం

ఊట్కూరు: మండలంలోని ఈ నెల 25న గీతా ఆస్పత్రి పేట వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ భరత్ రెడ్డి కోరారు. ఈ శిబిరంలో ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ విశ్వనాథ్, స్త్రీవైద్య నిపుణురాలు డాక్టర్ గీత పాల్గొంటారని తెలిపారు. జనరల్ వ్యాధులు, కిడ్నీ సమస్యలు, మహిళ సంబంధిత వ్యాధులతోపాటు రక్తపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందిస్తారని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి వైద్యశిబిరం ప్రారంభమవుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మద్దూర్ సమగ్రాభివృద్ధికి ప్రణాళిక



ప్రభుత్వ భూమి పరిశీలిస్తున్న కడా అధికారి వెంకట్‌రెడ్డి

మద్దూరు: మండల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఇందు కోసం పట్టణ శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను గుర్తిస్తున్నామని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకట్‌రెడ్డి ముందుగా మద్దూరు పట్టణ శివారులోని సర్వే 111, 292, ఖాజీపూర్ శివారులోని 127 సర్వేనంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూములను స్థానిక తహసీల్దార్ మహేష్‌గౌడ్, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం మండలానికి మంజూరైన డిగ్రీ కళాశాల కోసం కనీసం ఐదుఎకరాల స్థలం చూడాలానికి తహసీల్దార్ మహేష్‌కు ఆదేశించారు. భూమి సేకరించిన వెంటనే కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరవుతాయన్నారు. అలాగే మద్దూరులోని సీహెచ్‌సీ ఆస్పత్రిలో అతి త్వరలో డాక్టర్లు ఉండేవిధంగా చూస్తామన్నారు. మద్దూరు పట్టణంలో రెండు ప్రధాన రోడ్లను 35ఫీట్ల వెడల్పులో పనులు చేయిస్తామని పేర్కొన్నారు. గతంలో మంజూరైన రోడ్డును ఇంకా దూరం పెంచి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన గురుకుల పాఠశాల భవన నిర్మాణం రూ.20కోట్లతో పనులు జరుగుతాయని పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అదనపు తరగతి గదులు నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు తీసుకున్నామని, త్వరలో వాటికి నిధులు మంజూరవుతాయన్నారు. రెనివట్ల పాఠశాల భవన నిర్మాణానికి ఓ దాత భూమి ఇచ్చారని వాటిని అంచన వేయించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.

144 కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మండల తహసీల్దార్ కార్యాలయంలో 144మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, వైస్‌ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలతో కలిసి పంపిణీ చేశారు. గతంలో పెండింగ్‌లో ఉన్న చెక్కులను మంజూరు చేయించామని, ఇంకా పెండింగ్‌లో ఉంటే త్వరగా పంపాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు సంజీవ్, వీరేష్‌గౌడ్, సతీష్, సుభాష్, లక్ష్మణ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: గుండుమాల్ మండల పరిధిలోని పలు గ్రామలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. స్థానిక రైతు వేదిక భవనంలో శుక్రవారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీ మధుకర్‌రావు, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, తహసీల్దార్ పాండు, మాజీ సర్పంచ్ సురేష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విక్రంరెడ్డి, ఆర్ఐ వెంకట్రాములు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో మేధాశక్తిని పెంపొందించాలి



కోటకొండలో విజేతలను అభినందిస్తున్న టీచర్లు



చిన్నజట్రంలో ..

నారాయణపేట రూరల్: విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని వెలికితీసేందుకు ఉపాధ్యాయుడు కృషి చేయాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోటకొండ జెడ్పీస్కూల్‌లో క్లస్టర్ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా 11పాఠశాలలు పాల్గొనగా కోటకొండ ప్రాథమిక పాఠశాల ప్రథమ, ఊటకుంటతండా ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రకాల అంశాల్లో శిక్షణ ఇస్తు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంగా చదువుకునే విధంగా చూడాలన్నారు. అన్నిరకాల సాంస్కృతిక అంశాల్లో ప్రావిణ్యం పొందేవిధంగా తర్ఫీదును ఇవ్వాలన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి, ఆర్‌పీలు భాస్కర్‌రెడ్డి, అపర్ణ, ఆయా పాఠశాలల టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

మండలంలోని కొల్లంపల్లి క్లస్టర్‌లో సీఆర్‌పీ రవిప్రకాష్ పర్యటించారు. కొల్లంపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతోపాటు చిన్నజట్రం యూపీఎస్‌లను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఎల్ఎన్ అమలుతీరు, ఉపాధ్యాయులు చేపడుతున్న వినూతన్న విధానాలపై పర్యవేక్షించారు. టీచర్లు విధిగా సమయపాలన పాటించాలని, టీఎల్‌ఎంను ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం చదువుకోవాలి



మాట్లాడుతున్న విశ్వనాథం శ్రీనివాస్

ఊట్కూరు: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సైకాలజిస్ట్ విశ్వనాథం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పదోతరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలని, ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా పరీక్షలకు హాజరుకావాలన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరుప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. దేశ నాయకుల జీవిత చరిత్రను చదివి స్ఫూర్తిపొందాలని ఆయన కోరారు. పరీక్షలకు సంబంధించి మేలకువలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, నాయకులు వెంకటేష్ శెట్టి, శ్రీనివాసులు, ఎంపీటీసీ హన్మంతు, హెచ్‌ఎం స్పందన, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం లింగప్ప



మాగనూర్: మండలంలోని కొల్పూర్‌కు చెందిన లింగప్ప రెండు చేతులు లేకున్నా రెండు గోల్డ్‌మెడల్ సాధించి యవతకు ఆదర్శం లింగప్ప నిలిచాడని కాంగ్రెస్ నాయకులు శంకర్, లింగంగౌడ్ అన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి నేడు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గొప్పవిషయమని కొనియడారు. ఈ మేరకు.. లింగప్పను స్థానిక పంచాయతీ ఆవరణలో గ్రామస్తులు కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. లింగప్ప జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. గ్రామానికి చెందిన ముద్దురాములు లింగప్పకు తన వంతుగా రూ. 1116 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో దాసరి నాగప్ప, నర్సింహులు, తాయప్ప, వినోద్‌కుమార్, గురు నర్సింహులు, రాములు, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

మాగనూర్: విద్యార్థులు రక్తహీనత సమస్యను అధిగమించాలని పౌష్టికహారాన్ని తీసుకోవాలని డాక్టర్ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్వాట్‌లో జెడ్పీ ఉన్నత పాఠశాలలో అనమియా ముక్త కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఐఎఫ్‌ఏ మాత్రలను పంపిణీ చేశారు. విద్యార్థులు పౌష్టికాహారం అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు భాగ్యలక్ష్మి, అన్వేష్, ఫార్మసిస్ట్ సరిత, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పకృతివనం పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

మాగనూర్: మండలంలోని పర్మన్‌దొడ్డిలో పల్లెప్రకృతివనం అగ్నికీలల్లో చిక్కుకుని బూడిదైంది అనే వార్త శుక్రవారం సాక్షి దిన పత్రికలో రావడంతో ఇన్‌చార్జి ఎంపీడీఓ జైపాల్‌రెడ్డి పల్లెప్రకృతి వనాన్ని సందర్శించారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో స్పందించి అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బోర్డు మరమ్మతు పనులను ప్రారంభించి, మొక్కలను పరిశీలించారు. మొక్కలు కాలిపోయిన వాటి స్థానంలో నూతన మొక్కలు నాటిస్తామని తెలిపారు.

ఎఫ్‌ఎల్‌ఎన్ ఆధారంగా బోధించాలి

దామరగిద్ద: ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు ఎఫ్‌ఎల్ఎన్ ఆధారంగా బోధించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం జ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం సీపీఎం పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. గణిత ప్రక్రియలు సాధించేలా బోధించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. సీఆర్‌పీ ఉషెనప్ప పాల్గొన్నారు.

వాహనాల వేలం



వేలంలో పాల్గొన్న అదనపు ఎస్పీ నాగేంద్రుడు

మక్తల్: స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో గుర్తింపులేని వాహనాలకు అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో శుక్రవారం వేలం నిర్వహించారు. వేలం పాటలో హైదరాబాద్‌కు చెందిన ఎండీ బషీర్ రూ.1.10 లక్షలకు వేలం పాడి దక్కించుకున్నారు. వేలంలో వచ్చిన డబ్బులను ప్రభుత్వ ట్రెజరీలో డీడీ రూపంలో జమచేశామని ఏఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సి.చంద్రశేఖర్, మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

నేడు వీరశైవ లింగాయత్ మండల సమావేశం

దామరగిద్ద: మండల వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం మండల సససమావేశాన్ని శనివారం మండలంలోని కంసాన్‌పల్లిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు రాచప్ప, ట్రెజరర్ బస్వంత్‌రాజ్ తెలిపారు. కంసాన్‌పల్లి చంద్రమౌళేశ్వరీ ఆలయంలో మండల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. వీరశైవ లింగాయత్ లింగబలిజ సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మక్తల్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు



మద్దూరులో..

మక్తల్: మండలంలోని కాట్రెమ్‌పల్లిలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా కావేరి, ఎంఈఓ మనిషా, చంద్రశేఖర్, సంతోష్, మురారి, వీణ, అక్షిత, రఘురాం ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహాచారి, నర్సింహులు, పూజిత, జ్యోతి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మద్దూరు ఎంపీపీఎస్, భూనీడ్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. భూనీడ్ పాఠశాలలో హెచ్‌ఎంగా రుబీనా, కలెక్టర్‌గా శృతి, డీఈఓగా అనిల్‌కుమార్, ఎంఈఓగా కార్తీక్, వీరితోపాటు మరో 20మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాజరత్నం, సుధారాణి, ఎంఎస్‌ఓ బాలకిష్టప్ప, ఉపాధ్యాయులు సుభాష్, రఫీయా, పర్వీన్, పుష్పలత, కిశోర్, స్వాతిక్ పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓగా వరలక్ష్మి, హెచ్‌ఎంగా నిహారికతోపాటు ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం చక్కగా పాఠాలు బోధించిన వారికి ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మార్సీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు.హెచ్‌ఎం బస్నేష్, ఉపాధ్యాయులు సత్యపాల్, కిరణ్, శేఖర్, నరేష్ పాల్గొన్నారు.

కృష్ణా: మండల పరిధిలోని గుడెబల్లూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా శ్రావణి, డీఈఓగా మల్లప్ప, ఎంఈఓగా సురేష్, హెచ్‌ఎంగా ఆనంద్‌తో పాటు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శంకర్, శ్రీనివాస్‌రావు, అర్జున్, ఖాజా, స్వరూప, కల్యాణి, నాగవేణి పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలోని మందిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎంగా భవాని, డీఈఓ లక్ష్మి, ఎంఈఓ సాయిశృతి వ్యవహరించారు. మేరకు చక్కగా పాఠాలు బోధించిన విద్యార్థులకు హెచ్‌ఎం సుజాత అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరి, రాజేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో



ఊట్కూర్‌లో..



ధన్వాడలో..

లాస్య నందిత మృతిపై ప్రగాఢ సంతాపం



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట: ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధకరమని మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకురాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

దామరగిద్ద: రోడ్డు ప్రమాదంతో అకాల మృతి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రెడ్డి మృతిపట్ల జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. హన్మంతు, భీంషప్ప, హన్మంతు, సాబన్న, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

సంత్‌గాడ్గే బాబా ఆశయాలను నెరవేరుద్దాం



సంత్‌గాడ్గే బాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: అంటరానితనం నిర్మూలన కోసం కృషిచేయడంతో పాటు మూఢనమ్మకాల బారి నుంచి సమాజాన్ని మేలుకొల్పిన గొప్ప యోధుడు కర్మయోగి సంత్‌గాడ్గే బాబా అని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌సాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో శుక్రవారం సంత్‌గాడ్గేబాబా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ సంత్‌గాడ్గేబాబా తన జీవితాంతం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ భారత్ కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రతి రోజు ఏదో ఒక గ్రామంలో చీపురుతో వచ్చి శుభ్రం చేసేవారని గుర్తుచేశారు. బాబా శ్రమదానం వల్ల స్వచ్ఛభారత్‌కు మూలాలు ఏర్పడ్డాయని అన్నారు. జిల్లా కోకన్వీనర్లు సవారి సత్యం, రుద్రారం సత్యం, ఆశన్న ముదిరాజ్, వివిధ సంఘాల అధ్యక్షులు పురుషోత్తం, మహేందర్, ధనరాజ్, నాయకులు బాలచందర్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: సంత్ గాడ్గే బాబా జయంతిని శుక్రవారం జిల్లా కేంద్రంలోని జై భీమ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. జ్ఞాన నీలి మెరుపు బహుజన మహనీయుల శోభాయాత్ర కమిటీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రమేష్, వెంకటస్వామి, సింగిరెడ్డి పరమేశ్వర్, శివన్న, నాగన్న, అజీమ్, శ్రీనివాస్, ఎ.శేఖర్, పవన్‌కుమార్, పాండు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

అమరచింత: కేంద్ర ప్రభుత్వం రైతులపై నిర్బంధ విధానాలను అవలంభిస్తున్నదని రైతు వ్యతిరేక విదానాలపై కేంద్రం అవలంభిస్తున్న తీరుపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని రైతు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ రాజదానిలో గత 16 నెలలుగా రైతులు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్న రైతులపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులపై పోలీసులతో దాడులు చేయ్యించడం, డ్రోన్‌ల ద్వార ఫైరింగ్ చేయ్యించడం వంటి పనులకు పూనుకోవడం శోచనీయమన్నారు. స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ,రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయ్యాలని డిమాండ్ చేశారు, పోలీసు దాడులలో మరనించిన రైతు కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఎస్ రైతుసంఘం జిల్లా కోశాధికారి వెంకటేష్, సీఐటీయు జిల్లా నాయకులు ఆర్‌ఎస్.రమేష్, అజయ్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు రాఘవేంద్ర, ఎస్ఈ.శ్యాంసుందర్ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

ఆత్మకూర్: ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి స్థానిక గాంధీచౌక్, చెరువుకట్ట వద్ద ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురుపై కేసు నమోదు చేశారు. అలాగే వాహనదారుల హెల్మెట్లు, ఆర్సీ, లైసెన్సులు పరిశీలించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని, తాగి డ్రైవింగ్ చేయరాదని సూచించారు.